

కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జిల్లా నాయకుడు రామలింగయ్య

## బీఆర్ఎస్‌లో చేరికలు

అర్వపల్లి, నవంబర్ 18 : మండలంలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం అవిలయ్య, కొంగల నర్సయ్య, పలువురు నాయకులు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం జిల్లా నాయకుడు బొడ్డు రామలింగయ్య వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కసనబోయిన వెంకన్న, ఉపాధ్యక్షుడు ఇటికాల సాయిలు, లొడంగి లింగరాజు, వార్డు సభ్యులు చెరుకు తిరుపతయ్య, ఉయ్యాల రాము, మచ్చ మహేశ్, మధు, సైదులు, శ్రీను, బొల్లం శ్రీశైలం, రుషిపాక సైదులు, బందెల గోవర్ధన్, సిరికొండ సత్తయ్య, ఉయ్యాల యాదగిరి, బందెల శంకరయ్య, నరేందర్, వెంకన్న, యాదగిరి, అంజయ్య, కొండలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కే మా మద్దతు

- టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందు



అడ్డగూడూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందు

అడ్డగూడూరు, నవంబర్ 18 : నవంబర్ 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కే తమ మద్దతు ఉంటుందని టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో టీఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజక వర్గంలో ప్రవేశపెట్టిన దళిత బంధు పైలెట్ ప్రాజెక్ట్‌లో అధికంగా మాదిగలే లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. కిశోర్‌కుమార్ గెలుపు కోసం టీఎమార్పీఎస్ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

అర్వపల్లి : నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టాలను తీర్చుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కే బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మాదిగల మద్దతు ఉంటుందని జిల్లా నాయకుడు బందెల అర్వపల్లి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న అభ్యర్థి ఏనాడు మాదిగల కోసం పాటుపడలేదని పేర్కొన్నారు.

# ప్రజల బాగోగులు పట్టని కాంగ్రెస్, బీజేపీ మనకొద్దు

**కడుపులో పెట్టుకుని కాపాడుకునే కేసీఆరే కావాలి**

**ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్**

**మోత్కూరు మండలంలో ఎన్నికల ప్రచారం**



అనాజిపురంలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, పక్కన ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు, నవంబర్ 18 : ఐదేండ్లకోసారి ఎన్నికలప్పుడు మాత్రమే వస్తూ ప్రజల బాగోగులు పట్టని కాంగ్రెస్, బీజేపీలు మనకొద్దని.. ప్రజలను కడుపులో పెట్టుకుని కాపాడుకునే ముఖ్యమంత్రి కేసీఆరే కావాలని బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్ అన్నారు. శనివారం మండలంలోని అనాజిపురం, బుజిలాపురం, కొండగడప, పాటిమట్ల, పొడిచేడు, పాలడుగు, దత్తప్పగూడెంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుజిలాపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు కిశోర్‌కుమార్‌కు మంగళ హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు, మరింత అభివృద్ధి కోసం నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోమారు ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. గత పాలకులు నియోజక వర్గ అభివృద్ధిని విస్మరించారన్నారు. తాను ఎమ్మెల్యే ఆయ్యాక నియోజక వర్గాన్ని ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరోసారి తుంగతుర్తిలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు కరువు కాటకాలు, కక్షలతో ఉన్న ఈ ప్రాంతానికి ఎస్సారెస్పీ కాల్వ ద్వారా కాళేశ్వరం జలాలు తీసుకొచ్చి ఆరు మండలాల్లోని లక్ష ఎకరాలను సాగులోకి తెచ్చి కరువును పారదోలిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని వివరించారు. బునాదిగాని కాల్వ అసంపూర్తి పనులను పూర్తి చేసి బస్వాపురం ప్రాజెక్టుకు అనుసంధానం చేసి మోత్కూరు, అడ్డగూడూరుకు కాళేశ్వరం జలాలను తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వరన్నారు. రైతు బంధును సైతం బంద్ చేస్తారని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవకుడిగా పని చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు ఎకరానికి రూ.10వేలు ఇస్తుండగా ఎన్నికల అనంతరం దాన్ని రూ.16 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌కు రూ.2 లక్షలు, రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి కింద పేద మహిళలకు రూ.3 వేలు, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు, అన్నపూర్ణ కార్డు దారులకు సన్న బియ్యం, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించనున్నట్లు వెల్లడించారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం కోసం ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి తనకూ ఎమ్మెల్యే అవకాశం కల్పించాలని కోరారు. మండలంలోని పాటిమట్ల, పొడిచేడులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, నియోజక వర్గ రాజకీయ పరిశీలకుడు నేవూరి ధర్మేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనాలక్ష్మీనర్సింహారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదాసంతోశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాసోజు శంకరమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొణతం యాకూబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, చింతల విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, కొండ సోంమల్లు, ఆయా గ్రామాల పార్టీ శాఖల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



పాటిమట్లలో ప్రచారానికి హాజరైన పార్టీ శ్రేణులు, ప్రజలు

# అరవయేండ్లలో జరుగని అభివృద్ధి పదేండ్లలోనే..

**ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మళ్లీ ఆశీర్వదించండి**

**ప్రజలకు జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక విజ్ఞప్తి**

**నాగారం బంగ్లాలో ఇంటింటి ప్రచారం**

**పాల్గొన్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీమణి కమల**

నాగారం, నవంబర్ 18 : అరవై ఏండ్లలో జరుగని అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలో కేవలం పదేండ్లలోనే జరిగిందని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దిపికా యుగేందర్‌రావు అన్నారు. తుంగతుర్తి నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న కిశోర్ కుమార్‌ను ఆశీర్వదించి మరోమారు గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు. శనివారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సతీమణి కమలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ తిరిగి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరించి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, మార్కెట్ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పత్తేపురం శ్రీలత, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, సర్పంచ్ కుంభం కరుణాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నబోయిన మల్లేశ్, పాశ మధుసూదన్‌రెడ్డి, నరేశ్‌కుమార్, చిప్పలపల్లి సోమయ్య, మురళి పాల్గొన్నారు.




నాగారం : నాగారం బంగ్లాలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరించి ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, పక్కన ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీమణి కమల



మద్దిరాల : చౌవుల్లతండలో కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్



తిరుమలగిరి మున్సిపాలిటీలోని 11వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అర్వపల్లి : కుంచమర్తిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ రేణుక



అడ్డగూడూరు : చిర్రగూడూరులో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నూతనకల్ : చిల్పకుంట్ల గ్రామంలో మ్యానిఫెస్టో వివరిస్తూ కారు గుర్తుకు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు



తుంగతుర్తి : రావులపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ సైదులు

**మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతు తెలుపాలి..**

మద్దిరాల : పదేండ్లుగా రాష్ట్ర ప్రజలకు మంచి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి జరుగబోయే ఎన్నికల్లో తమ ఓటుతో మద్దతు తెలుపాలని రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ అన్నారు. మండలంలోని చౌవుల్లతండాలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ముకుందాపురంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, గుమ్మడవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గడ్డ వెంకన్న, చందుపట్లలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, చిననెమిలలో మండల అధికార ప్రతినిధి రావుల వెంకన్న, పోలుమల్ల, గోరెంట్ల, జి కొత్తలపల్లి, మద్దిరాల, కుంటపల్లి, రెడ్డిగూడెం, మామిండ్లమడవ గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కిశోర్ కుమార్‌ను గెలిపంచాలని కోరారు.